భక్తులతో కిటకిటలాడిన శైవ క్షేత్రాలు

తాంసి(తలమడుగు): పూజలు చేస్తున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

బజార్‌హత్నూర్: మహాదేవుని ఆయలంలో పూజలు చేస్తున్న భక్తులు

- కనుల పండువగా శివపార్వతుల కల్యాణం
- ఉపవాస దీక్షలు, జాగరణ చేపట్టిన భక్తులు
- ఆలయాలను సందర్శించిన ఎమ్మెల్యేలు

ఎదులాపురం, మార్చి 8: జిల్లా వ్యాప్తంగా మహా శివరాత్రి పర్వదినాన్ని శుక్రవారం భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రధాన శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయాల్లో శివ పార్వతుల కల్యాణ మహోత్సవాలను కనుల పండువగా నిర్వహించారు. పరమశివుడి కృపాకటాక్షాలతో సమస్త మానవాళి సుఖ సంతోషాలతో జీవించాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఆకాంక్షించారు. గంగ పుత్ర శివాలయంలో ఆయన కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు.

జైనథ్, మార్చి 8 : మండలంలోని భోరజ్, కోరట, పెండల్‌వాడ గ్రామాల్లోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. శివ పార్వతుల కల్యాణం, లింగోద్భవ కార్యక్రమం నిర్వహించారు. పెండల్‌వాడ ఆత్మలింగ ఆంజనేయస్వామిని డీసీసీబీ చైర్మన్ భోజారెడ్డి, కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్‌రెడ్డి దంపతులు దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ఈవో వామన్‌రావ్, జడ్పీటీసీ అరుంధతీవెంకట్ రెడ్డి, ఎంపీటీసీ అశోక్ ఉన్నారు.

కెస్లాపూర్ నాగోబా ఆలయంలో..

ఇంద్రవెల్లి, మార్చి8: కెస్లాపూర్ నాగోబా ఆలయంలో శుక్రవారం మహా శివరాత్రిని పురస్కరించుకొని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి నాగోబాను దర్శించుకున్నారు. కెస్లాపూర్ గ్రామ పటేల్ మెస్రం వెంకట్‌రావ్ ఆధ్వర్యంలో నాగోబాకు పూజలు చేసి శివరాత్రి ఉత్సవాలను ప్రారంభించారు. దత్తుమహారాజ్ ఆధ్మాత్మిక ప్రవచనాలు చేశారు. మెస్రం వంశీయులు బాధిరావ్ పటేల్, జంగుపటేల్, లంబారావ్, దేవ్‌రావ్, సోనేరావ్, శేఖర్‌బాబు, ఆనంద్‌రావ్, మాణిక్‌రావ్ పాల్గొన్నారు.

భక్తి మార్గంలో నడవాలి

ఉట్నూర్, మార్చి 8: ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో నడవాలని జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. శివపార్వతుల కల్యాణంలో పాల్గొన్నారు.

ఉట్నూర్ రూరల్, మార్చి 8: మండలంలోని సాలేవాడ(కే)లోని హరహర మహాదేవ్ శివాలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఏర్పాట్లు చేశారు.

భక్తిశ్రద్ధలతో మహా శివరాత్రి

బోథ్, మార్చి 8 : బోథ్‌లోని శివభక్త మార్కండేయ, సోనాల రాజరాజేశ్వర స్వామి ఆలయాల్లో అభిషేకాలు చేశారు. సోనాలలో తుల అరుణ్ కుమార్ ప్రత్యక పూజలు చేశారు. కుచులాపుర్ సమీపంలోని వాగులో కొలువైన సోమేశ్వరునికి భక్తులు పూజలు నిర్వహించారు. నిగిని అటవీ ప్రాంతంలో కైలాస్ శిఖర గుట్టపై ఉన్న మహాదేవుని దర్శనానికి భక్తులు బారులు తీరారు. ఆలయ వ్యవస్థాపకుడు శ్రీసంత్ లింబాజీ మహారాజ్ మహాలింగంతోపాటు నంది విగ్రహాలకు అభిషేకాలు చేశారు.

మల్లికార్జునస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

ఇచ్చోడ, మార్చి 8 : సిరిచెల్మ మల్లికార్జున స్వామిని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దర్శించుకున్నారు. భక్తులకు వాటర్ బాటిళ్లు, మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం ముక్రా(కే)లో జాతీయ మహిళా దినోత్సవంలో పాల్గొన్నారు. తాజా మాజీ సర్పంచ్ గాడ్గె మీనాక్షి, ఎంపీటీసీ గాడ్గె సుభాష్ ఎమ్మెల్యేను సన్మానించారు. ఎంపీపీ నిమ్మల ప్రీతంరెడ్డి, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు పాండురంగ్, మహేందర్, దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు.

శివాంబికేశ్వరాలయంలో ఎమ్మెల్యే పూజలు

తాంసి(తలమడుగు), మార్చి 8 : తలమడుగు మండలం సుంకిడి శివాంబికేశ్వరాలయంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం చెర్లపల్లి ఏక బిల శివాలయం, ఝరి శివాలయాన్ని ఎమ్మెల్యే దర్శించుకున్నారు. వేద పండితులు ఎమ్మెల్యేను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం కబడ్డీ పోటీలు ప్రారంభించారు. తాజా మాజీ సర్పంచ్ స్వప్నరత్న ప్రకాశ్, బీఆర్ఎస్ నాయకులు కేదారేశ్వర్ రెడ్డి, అభిరాంరెడ్డి పాల్గొన్నారు.

శివనామస్మరణతో మార్మోగిన ఆలయాలు

బజార్‌హత్నూర్, మార్చ్ 8: మండలంలోని పిప్పిరి, గిర్నూర్, బజార్‌హత్నూర్, జాతర్ల శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బజార్‌హత్నూర్ మహాదేవుని ఆయలంలో శోభాయాత్ర చేపట్టారు. రాత్రి శివపార్వతుల కల్యాణం చేశారు.

భీంపూర్ మండలంలో..

భీంపూర్, మార్చి 8: భీంపూర్ మండలం గుబిడి, అంతర్గాం, కరంజి, అర్లి, పిప్పల్‌కోటి , గొల్లఘడ్‌లో శివాలయాల్లో శివపార్వతులను బిల్వపత్రాలతో కొలిచారు. పిప్పల్‌కోటిలో శివపార్వతుల కల్యాణం నిర్వహించారు. వడూర్ భైరాగి గుట్టపై శనివారం జాతర, ప్రసాద వితరణ చేయనున్నారు. సరిహద్దు గ్రామాలవారు మహారాష్ట్రలోని ఉన్‌కేశ్వర్, రాంనగర్ శైవక్షేత్రాలకు బయలుదేరి వెళ్లారు.

సేవాలాల్ దీక్షతో ఆధ్యాత్మిక భావన

నార్నూర్, మార్చి 8:శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ దీక్షతో ఆధ్యాత్మిక భావన పెరుగుతోందని జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ అన్నారు. కొత్తపల్లి(హెచ్)సేవాలాల్ మహారాజ్ దీక్షభూమికి ఉమ్మడి జిల్లాతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి బంజారాలు, లంబాడాలు పెద్ద సంఖ్యలో తరిలివచ్చారు. జడ్పీ చైర్మన్ పాల్గొని పూజలు చేశారు. దీక్ష గురువు ప్రేమ్ సింగ్ మహారాజ్ ఆధ్వర్యంలో భోగ్‌బండార్ నిర్వహించారు. పీఏసీఎస్ చైర్మన్ సురేశ్, నాయకులు అనిల్, దేవిదాస్, శేషారావ్, రామేశ్వర్, రాథోడ్ రమేశ్, దుపానాయక్, నరహరిదాస్ పాల్గొన్నారు. మండల కేంద్రంలోని తిరుమల తిరుపతి దేవస్థానం, భీంపూర్‌లోని శివుని మందిరం, చోర్‌గావ్ శివాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. రెండు రోజుల ఉపవాస దీక్షలు స్వీకరించారు.

నేరడిగొండలో..

నేరడిగొండ, మార్చి 8 : కుంటాల జలపాతం వద్ద గల సోమేశ్వరాలయం, నేరడిగొండలోని రాజరాజేశ్వర ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. రాజరాజేశ్వరస్వామి ఆలయంలో బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్‌తో వేదపండితుడు శ్రావణ్‌కుమార్‌శర్మ అభిషేకం తదితర పూజలు చేయించారు.

ఎదులాపురం: శివలింగార్చన చేస్తున్న భక్తులు

బోథ్: శివయ్య దర్శనం కోసం బారులు తీరిన భక్తులు

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

ఎదులాపురం: వివిధ రంగాల్లో రాణించిన మహిళలను సన్మానిస్తున్న బెస్ట్ ఫ్రెండ్స్ హెల్ప్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు, ఉట్నూర్ రూరల్: శ్యాంపూర్‌లో గ్రామ పంచాయతీ మహిళా కార్మికులను సన్మానిస్తున్న వైస్ ఎంపీపీ

ఇంద్రవెల్లి: పారిశుధ్య మహిళా కార్మికులకు సన్మానిస్తున్న నాయకులు

ఎదులాపురం,మార్చి8: జిల్లాలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా జరుపుకొన్నారు. బెస్ట్ ఫ్రెండ్స్ హెల్ప్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో సేవలందిస్తున్న మహిళలను సత్కరించారు. ముఖ్య అతిథులుగా డాక్టర్లు రమ, సుమలత, ప్రియాంక, సామాజిక కార్యకర్త శశికళ పాల్గొన్నారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, సలహాదారుడు సాబీర్ హుస్సేన్, సభ్యులు వాగ్మారే దమ్మకీర్తి, మోయిన్, దీపక్, మహేంద్ర ,శ్రీలత, ఉన్నారు. మావల కుమ్రం భీంకాలనీలో ఆదివాసీ మహిళా సంఘం ఆధ్వర్యంలో ఉత్సవాలు జరుపుకొన్నారు. ముఖ్య అతిథులుగా సంఘం జిల్లా అధ్యక్షురాలు గొడం రేణుక, ఉపాధ్యక్షురాలు ఇందిర, ఆత్రం సుగుణ, ప్రముఖ డాక్టర్ నైతం సుమలత, చిట్యాల సుహాసి నీరెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో సొయం లలిత, తుల్జాపూరే శోభ, కుమ్ర శాంతాబాయి, తులసి, గెడం లీలావతి, వెట్టి పంచపూల, కనక యశోద, గోడం గణేశ్, ఉయికా సంజీవ్, వెట్టి మనోజ్, దుర్గం రాజేశ్వర్ ఉన్నారు.

మహిళా బిల్లు తక్షణమే అమల్లోకి తేవాలి

లోక్‌సభలో అమోదించిన మహిళా బిల్లు తక్షణమే అమల్లోకి తీసుకు రావాలని ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి మంజుల డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని భగత్‌సింగ్‌నగర్‌లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళా చట్టాలను పటిష్టంగా అమలు చేయాలన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు లంకా రాఘువులు మాట్లాడుతూ.. శ్రామిక మహిళలు కనీస వేతనాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు స్వామి, పోచక్క, ఆశన్న, రేణుక, ఛాయాబాయి, లత, ఆరిఫా, ప్రభు ఉన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

ఉట్నూర్ రూరల్, మార్చి 8: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని వైస్ ఎంపీపీ దావులే బాలాజీ అన్నారు. శుక్రవారం శ్యాంపూర్ గ్రామ పంచాయతీ మహిళా కార్మికులను ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా శాలువాలతో సన్మానించి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లిక, మాజీ ఉప సర్పంచ్ కేశవ్, పంచాయతీ కార్యదర్శి మతిన్ తదితరులు పాల్గొన్నారు.

శ్రమ దోపిడీ నుంచి విముక్తి కలిగించాలి

మహిళలను శ్రమ దోపిడీ నుంచి విముక్తి కలిగించాలని రాజ్‌గోండ్ ఆశయ సాధన కమిటీ జిల్లా అధ్యక్షుడు మర్సుకోల తిరుపతి అన్నారు. శుక్రవారం లక్కారంలో యాక్షన్ ఎయిడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలందరూ ఐక్యంగా హక్కులు సాధించుకోవాలన్నారు. కార్యక్రమంలో మహిళా నాయకురాలు కడమండ్ల రాజమణి, రాయిసెంటర్ సర్‌మేడి సలాం దేవురావు, రాంజీ గోండ్ నగర్ గ్రామ పటేల్ కాత్లే హుస్సేన్‌రావు పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు ప్రభుత్వం కృషి

ఇంద్రవెల్లి, మార్చి8: మహిళా సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ముకాడే ఉత్తమ్ పేర్కొన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇంద్రవెల్లి మేజర్ గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామపంచాయతీ పారిశుధ్య మహిళా కార్మికులను శాలువాలతో సన్మానించారు. మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ మసూద్, సీనియర్ నాయకుడు జితేందర్, పట్టణాధ్యక్షుడు ఎండీ జహీర్, మాజీ మండలాధ్యక్షుడు నాగోరావ్ పాల్గొన్నారు.

మహిళా చట్టాలపై అవగాహన

ఇచ్చోడ, మార్చి 8 : మండలకేంద్రంలోని కేజీబీవీ లో శుక్రవారం మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా జాగృతి కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా మండల లీగల్ సర్వీసెస్ హుస్సేన్, బోథ్ సీఐ భీమేశ్, అడ్వకేట్ విజయ్ హాజరై విద్యార్థినులకు మహిళలకు సంబంధించి చట్టాలు, హక్కులపై అవగాహన కల్పించారు. కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ మల్లిక అతిథులను సన్మానించారు. సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

సిరికొండ మండలంలో..

ఇచ్చోడ(సిరికొండ), మార్చి 8 : సిరికొండలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు షేక్ ఇమామ్, మహిళా అధ్యక్షురాలు పవార్ ఆర్తి ఆధ్వర్యంలో ఆయా రంగాల్లో రాణిస్తున్న మహిళలను శాలువాలతో సన్మానించారు. నాయకులు మాధవ్ పటేల్, జింక మల్లేశ్, కిషన్, దత్తు, మహిళలు పాల్గొన్నారు.

ధన్నూర్(బీ)లో..

బోథ్, మార్చి 8 : మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్రన్న పేర్కొన్నారు. ధన్నూర్(బీ)లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ మహిళలు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఇక్కడ సరిత, ఇంద్ర, రాజమణి, లావణ్య, లత, శోభ పాల్గొన్నారు.

ఎదులాపురం: మాట్లాడుతున్న ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి మంజుల

ఇచ్చోడ: మాట్లాడుతున్న మండల లీగల్ సర్వీసెస్ హుస్సేన్

నేడు ప్రజాపాలన కౌంటర్ ఏర్పాటు

ఇచ్చోడ, మార్చి 8 :ప్రజాపాలనలో దరఖాస్తులు అందజేసిన వారు సవరించుకోవడానికి, కొత్తవారు దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 9న ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయనున్నట్లు ఎంపీడీవో లక్ష్మణ్, ఎంపీవో సాయిప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జీరో బిల్, గ్యాస్ సబ్సిడీ రానివారు ఆధార్ కార్డు, కరెంట్ బిల్లు, రేషన్ కార్డు, ఫోన్ నంబర్, గ్యాస్ బాండ్ వెంట తీసుకుని రావాలని తెలిపారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటలకు వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ప్రారంభానికి నోచుకోని ఫారెస్ట్ భవనం

బజార్‌హత్నూర్‌లో అలంకార ప్రాయంగా ఉన్న ఫారెస్టు భవనం

బజార్‌హత్నూర్, మార్చ్ 8: అటవీ శాఖాధికారులు స్థానికంగా ఉండి విధులు నిర్వహించడానికి బజార్‌హత్నూర్‌లో నూతనంగా నిర్మించిన ఫారెస్టు భవనం ప్రారంభానికి నోచుకోక అలంకారప్రాయంగా మారింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.24లక్షలతో భవన నిర్మాణ పనులు చేపట్టారు. భవన నిర్మాణం పూర్తయి నెలలు గడుస్తున్నా ప్రారంభానికి నోచుకోవడంలేదని మండల ప్రజలు విమర్శిస్తున్నారు. మండలంలోని 5 బీట్లలో నలుగురు ఫారెస్టు అధికారులు విధులు నిర్వహిస్తున్నారు. ఫారెస్టు భవనం ప్రారంభం కాకపోవడంతో కనీసం సేద తీరడానికి చోటు లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ తీసుకుని భవనాన్ని త్వరితగతిన ప్రారంభించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్‌కు సన్మానం

బోథ్, మార్చి 8 : బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన బొడ్డు గంగారెడ్డిని శుక్రవారం కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో ఏఐసీసీ రాష్ట్ర విచార్ విభాగ్ కో ఆర్డినేటర్ తుల అరుణ్, నాయకులు మల్లెపూల నర్సయ్య, జావిద్ అహ్మద్, షేక్ షాకీర్, తాహేర్, జూనెద్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311806-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

సేవ చేయడం అదృష్టం

పండ్లు,పాలు పంపిణీ చేస్తున్న సొసైటీ సభ్యులు

ఎదులాపురం, మార్చి 8: ప్రజలకు టైగర్ గ్రూప్ వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా సేవలందించడం అదృష్టమని అసోసియేషన్ అధ్యక్షుడు గోపాల్, ఉపాధ్యక్షుడు బట్టు మహేశ్ పేర్కొన్నారు. శుక్రవారం టైగర్ గ్రూప్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రిమ్స్ ఆవరణలో మహా శివరాత్రి ఉపవాస దీక్షలో పాల్గొన్నవారికి అల్పాహారం పండ్లు, పాలు పంపిణీ చేసి మాట్లాడారు. మానవసేవే మాధవసేవ అన్నారు. సేవలో చేరేందుకు ఇంద్రవెల్లి, జైనూర్, ఇచ్చోడ, గుడిహత్నూర్, జైనథ్, తలమడుగు, తాంసి, ఆదిలాబాద్ నుంచి యువకులు ముందుకు వస్తున్నారని తెలిపారు. ఇక్కడ ఆత్రం శివ, విక్కీ, పీటర్, ఆకాశ్, శేషు, విష్ణు, సురేందర్, సన్నీ తదితరులు ఉన్నారు.

కనులపండువగా బ్రహ్మంగారి కల్యాణం

బ్రహ్మంగారి కల్యాణంలో భక్తులు

భీంపూర్, మార్చి 8: కరంజి(టీ) బ్రహ్మంగారి గుడిలో శుక్రవారం వేదపండితులు వీరబ్రహ్మేంద్రస్వామి, గోవిందమ్మల కల్యాణం కనుల పండువగా నిర్వహించారు. అనంతరం మహాప్రసాద వితరణ చేశారు. మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్ స్వాతిక, లక్ష్మీబాయి, ఎంపీటీసీ దేవమ్మ , నాయకులు నరేందర్‌యాదవ్, నరేందర్‌రెడ్డి, నారాయణరావు , రెడ్డి విలాస్, నాటకమండలి ప్రతినిధులు ఉద్దవ్, సోమయ్య, గణేశ్, సంతోష్, లక్ష్మణాచారి, మహిళలు పాల్గొన్నారు.

వైభవంగా లక్ష్మీనరసింహస్వామి జాతర

లక్ష్మీనరసింహస్వామి

తాంసి, మార్చి 8 : వడ్డాడిలోని శ్రీలింబాద్రి లక్ష్మీనరసింహ స్వామి జాతర శుక్రవారం ప్రారంభమైంది. నరసింహ స్వామికి అభిషేకాలు నిర్వహించారు. శనివారం వరకు జాతర కొనసాగనుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. చివరి రోజున రథోత్సవం, కల్యాణం, ప్రసాద వితరణ చేట్టనున్నారు.

రేపు హైదరాబాద్‌లో సెమినార్

ఎదులాపురం, మార్చి8: అఖిల భారత హక్కుల జాతుల కుల పరిరక్షణ సమితికి సంబంధించిన సెమినార్‌ను ఈ నెల 10న హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ విశ్వేశ్వరయ్య భవనంలో ఉదయం 9 గంటలకు నిర్వహిస్తున్నట్లు సమితి సెంట్రల్ వర్కింగ్ ప్రెసిడెంట్ టీ సుశీల తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లా శాఖ నుంచి సొసైటీ సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఇక్కడ జిల్లా అధ్యక్షుడు రాజారాం, కార్యదర్శులు గంగాధర్, సుధాకర్, సభ్యులు నరేందర్, నారాయణ, ఆశన్న, సాగర్, ఇస్తారి ఉన్నారు.

రామ్‌నగర్‌లో గంజాయి పట్టివేత

ఎదులాపురం, మార్చి 8: పట్టణంలోని రామ్‌నగర్‌కాలనీ పరిధిలో శుక్రవారం మూడున్నర కేజీల గంజాయి పట్టుకున్నారు. వీటికి సంబంధించిన వివరాలను శనివారం వెల్లడిస్తామని డీఎస్పీ జీవన్ రెడ్డి తెలిపారు. గంజాయి కేసులో ఎంత మంది ఉన్నారు, ఎక్కడి నుంచి తరలిస్తున్నారనే వివరాలపై ఆరా తీస్తున్నట్లు సమాచారం

దవాఖానలో రోగుల అవస్థలు

- కనీస సదుపాయాలు లేక బాలింతల ఇబ్బందులు
- పట్టించుకోని వైద్యశాఖ అధికారులు
- నాడు సకల సౌలతులు ● నేడు సమస్యలు

నార్నూర్ దవాఖానలో సరైన సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతున్న బాలింతలు

నార్నూర్, మార్చి 8: సామాజిక ఆరోగ్యం కేంద్రంలో వసతులు లేక రోగులు అవస్థలు పడుతున్నారు. మండల కేంద్రంలో సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని గత ప్రభుత్వం ప్రారంభించింది. రోగులు, గర్భిణుల కోసం అన్ని రకాల వసతులు కల్పించింది. దీంతో దవాఖానకు వచ్చే రోగుల సంఖ్య పెరిగింది. వైద్య సిబ్బంది చైతన్యంతో గర్భిణులు ఇక్కడే ప్రసవం పొందుతున్నారు. ప్రతి నెలా 20-30 మంది గర్భిణులు ఈ దవాఖానలో ప్రసవిస్తున్నారు. ప్రస్తుతం సరైన సౌకర్యాలు లేక రోగులతో పాటు బాలింతలు ఇబ్బందులు పడాల్సివస్తున్నది. పడకలపై ఇంటి నుంచి తీసుకొచ్చిన బట్టలు పర్చుకునే పరిస్థితి. బాలింతలకు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, సాయంత్రం రుచికరమైన భోజనం పెట్టాల్సి ఉండాల్సిగా అవేవీ ప్రస్తుతం అందడంలేదు. బాలింతల కుటుంబీకులు ఇంటి నుంచే భోజనం, తాగునీరు తీసుకొస్తున్నారు. దవాఖాన భోజనం ఎందుకు పెట్టడం లేదంటే వడ్డించే వారికి ప్రభుత్వం డబ్బులు చెల్లించడం లేదంటూ వైద్య సిబ్బంది చెబుతున్నారు. దవాఖానలో మాతాశిశువుకు కనీస వసతులు కరువయ్యాయి. ప్రైవేటు దవాఖానకు వెళ్లి డబ్బు పెట్టే ఆర్థిక స్థోమత లేని బాలింతలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా వైద్యారోగ్యశాఖ అధికారులు స్పందించి భోజన , నీటి సమస్యను పరిష్కరించాలని బాలింతలు వేడుకుంటున్నారు.

ఇంటి భోజనాన్ని తింటున్న బాలింతరాలు హరిత

ఇంటి భోజనం తింటూ..

ప్రవసం కోసం బుధవారం వచ్చా. వైద్య సిబ్బంది సేవలు బాగానే ఉన్నాయి. కానీ భోజనం, తాగునీటి వసతి లేక పోవడం చాలా ఇబ్బంది పడాల్సి వస్తున్నది. గురువారం ఉదయం టిఫిన్ మాత్రమే ఇచ్చారు. తర్వాత భోజనం ఇవ్వకపోవడంతో ఇంటి నుంచి తీసుకొచ్చిన ఆహారం తిన్నాను. దవాఖానలో కనీస వసతులు కల్పించాలి.

-హరిత (బాలింత, పర్సువాడ , గాదిగూడ మండలం)